## నిబంధనలు పాటించాలి

- ఎన్నికల వ్యయ పరిశీలకులు అభిషేక్ దేవల్



కంట్రోల్ రూంను పరిశీలిస్తున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు అభిషేక్ దేవల్

నారాయణపేట, నవంబర్ 3: ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు అభిషేక్ దేవల్ అన్నారు. శుక్రవారం ఆయన జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం, సీ విజిల్ యాప్, వెహికిల్ ట్రాకింగ్, మీడియా సెంటర్‌ను తనిఖీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రీవెన్స్ కమిటీ ద్వారా సీజ్ చేసిన డబ్బులు ఏ విధంగా ఇస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. సోషల్ మీడియా తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. కలెక్టర్ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 554 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. నగదు రవాణాకు సంబంధించి 116 కేసులు నమోదయ్యాయని, రూ.10లక్షలు దాటిన 2 కేసులను ఆదాయ పన్ను శాఖకు అప్పగించినట్లు చెప్పారు. సువిధ ద్వారా పేటలో 89, మక్తల్‌లో 61 మంది అనుమతులు తీసుకున్నారని తెలిపారు. కంట్రోల్ రూంలో 24గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, టోల్‌ఫ్రీ నెంబర్ 1950, 249 కాల్స్, సీవిజిల్‌కు 45 ఫిర్యాదులు, ఎన్‌జీఆర్‌ఎస్‌కు 27 ఫిర్యాదులు వచ్చాయన్నారు. సరిహద్దుల వద్ద మొత్తం 7 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని వివరించారు. సమావేశంలో ఎస్పీ యోగేశ్ గౌతమ్, అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

## ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదల

నారాయణపేట, నవంబర్ 3: తెలంగాణ శాసనసభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గెజిట్ నోటిఫికేషన్ విడుదలైనట్లు నారాయణపేట అసెంబ్లీ నియోజకవర్గ 73 రిటర్నింగ్ అధికారి రాంచందర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఆర్వో కార్యాలయం నోటీస్ బోర్డులో ఎన్నికల గెజిట్‌ను ప్రదర్శించినట్లు ఆయన తెలిపారు. నవంబర్ 10 వరకు నామినేషన్లను దాఖలు చేయవచ్చన్నారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, 5వ తేదీ ఆదివారం నామినేషన్లు స్వీకరించబడవన్నారు. 13న ఉదయం 11గంటల నుంచి పరిశీలన ఉంటుందని, నామినేషన్ల ఉపసంహరణ చేసుకునేవారు 15న మధ్యాహ్నం 3గంటలలోపు అభ్యర్థి చేత రాతపూర్వకంగా ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈనెల 30న ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని పేర్కొన్నారు.

## వైభవంగా గజ్జలమ్మదేవి విగ్రహప్రతిష్ఠ



ఆలయంలో ప్రతిష్ఠించిన విగ్రహాలు

ధన్వాడ, నవంబర్ 3 : మండలంలోని గోటూర్ గ్రామంలో నిర్మించిన ఆలయంలో శుక్రవారం గజ్జలమ్మదేవి విగ్రహాన్ని వేదపండితుల మత్రోచ్ఛరణల మధ్య ప్రతిష్ఠించారు. ముడు రోజుల పాటు వైభవంగా నిర్వహించిన ప్రతి ష్ఠోత్సవాల్లో అమ్మవారి విగ్రహంతో పాటు లక్ష్మీదేవీ, నాభిశిలను ప్రతిష్ఠిం చచారు. కార్యక్రమంలో సర్పంచ్ నారాయణ రెడ్డి, కార్యనిర్వాహకులు కోట్ల ప్రభాకర్, మంగళి వెంకటయ్య, బసిరెడ్డి, వెంకటయ్య, మాజీ సర్పంచులు నాగేశ్వర్ రెడ్డి, బాలకిష్టమ్మ, ఉప సర్పంచ్ వెంక టరెడ్డి, నాయకులు సుదర్శన్ రెడ్డి, రాంకిషన్ గౌడ్, బాలరాజు, సంజీవరెడ్డి, పోర్ల నర్సింహులు, మాజీ ఎంపీటీసీ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా సీస్ పరీక్షలు

నారాయణపేట రూరల్, నవంబర్ 3: జిల్లా కేంద్రంలోని వివిధ పాఠశాలల్లో శుక్రవారం 3వ, 6వ, 9వ తరగతి విద్యార్థులకు స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్‌మెంట్ సర్వే (సీస్) పరీక్ష నిర్వహించారు. పేట శ్రీసాయిస్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్షాకేంద్రాన్ని డీఈవో అబ్దుల్‌గని పరిశీలించారు.

**ఊట్కూర్‌లో..**

ఊట్కూర్, నవంబర్ 3: మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో సీస్ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించారు. నిడుగుర్తి యూపీఎస్ పరీక్షా కేంద్రాన్ని ఎంఈవో వెంకటయ్య పరిశీలించారు.

**మాగనూర్‌లో..**

మాగనూర్, నవంబర్ 3: మండల వ్యాప్తంగా 486మంది విద్యార్థులు సీస్ పరీక్షలు రాసినట్లు నోడల్ అధికారి వెంకటయ్య, మాగనూర్ కాంప్లెక్స్ హెచ్‌ఎం నర్సింహులు శుక్రవారం ప్రకటనలో తెలిపారు.

# బీఆర్ఎస్‌తోనే మెరుగైన పాలన

- ఎమ్మెల్యే ఎస్.ఆర్.రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి
- పేటలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం



నారాయణపేటలో ప్రచారం చేస్తున్న స్వాతిరెడ్డి

నారాయణపేట, నవంబర్ 3: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 18, 19 వార్డుల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి గడపగడపకు వెళ్లి ప్రభు త్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను, మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. పట్టణం మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా మరోసారి ఎస్. రాజేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, కౌన్సిలర్లు గురులింగం, రాజేశ్వరీ, శిరీష, నారాయణమ్మ, అనిత, మేఘా, మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి, సీనియర్ నాయకులు మహిమూద్ తదితరులు పాల్గొన్నారు.

**బలహీన వర్గాలకు పెద్దపీట**

నారాయణపేట టౌన్, నవంబర్ 3: సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ మ్యాని ఫెస్టోలో బడుగు బల హీన వర్గాలకు పెద్దపీట వేశారని పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని వివిధ వార్డుల్లో సీనియర్ నాయకులు బస్సపురం వెంకట్రాములు, శివరాంరెడ్డి, చంద్రశేఖర్, జగదీశ్, ప్రతాప్‌రెడ్డి, కార్తీక్ తదితరుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటి తిరుగుతూ బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**బీఆర్ఎస్ నాయకుల ప్రచారం**

నారాయణపేట రూరల్, నవంబర్ 3: పేట మండలంలోని చిన్నజట్రం, జిలాల్‌పూర్, అంత్వార్, అభంగపూర్, అప్పిరెడ్డిపల్లి, జాజాపూర్, సింగారం, బండగొండ, భైరం కొండ తదితర గ్రామాల్లో శుక్రవారం బీఆర్ఎస్ నాయకుల ఇంటిటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి చేసిన అభివృద్ధి, బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి ఎస్.ఆర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేపూరి రాములు, రవీందర్ గౌడ్, రైతు బంధు సమితి జిల్లా సభ్యులు కోట్ల జగన్మోహన్‌రెడ్డి, అలీ శేర్, నాయకులు రాము, ఆంజనేయులు, వెంకటప్ప, కనకప్ప, విశ్వనాథ్, హన్మంతు, కిష్టప్ప పాల్గొన్నారు.



నారాయణపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



పేట మండలం చిన్నజట్రంలో..



ధన్వాడ లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**మరికల్ మండలంలో...**

మరికల్, నవంబర్ 3 : తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి జరి గిదని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు రాజేశ్‌యాదవ్, మాధ్వార్ సర్పంచ్ పూణ్యశీల అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు మాధ్వార్, పల్లెగడ్డ, ఇబ్రాహీంపట్నం, ఎలిగండ్ల, అప్పంపల్లి, పెద్దచింతకుంట గ్రామల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ తిరుగుతూ ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు, ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు వేసిన ఘనత ఎమ్మెల్యే ఎస్.ఆర్ రెడ్డిదేనన్నారు. అభివృద్ధిని చుసి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రామస్వామి, బసంత్, కొండారెడ్డి, జగదీశ్, నారాయణ, బాలస్వామి, అంజనేయులు, కృష్ణారెడ్డి, అశోక్‌రెడ్డి, చేన్నకేశవులు గౌడ్ పాల్గొన్నారు.

**ధన్వాడలో..**

ధన్వాడ, నవంబర్ 3: మండలంలోని గున్ముక్ల, కిష్టాపూర్, కొండాపూర్, గోటూర్, చర్లపల్లి , హన్మన్‌పల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ యువ నాయకుడు వడ్ల వెంకటయ్య ఓటర్ల కాళ్లుమొక్కి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో ధన్వాడ సర్పంచ్ చిట్టెం అమరెందర్‌రెడ్డి, చంద్ర శేఖర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎం.వెంకట్‌రెడ్డి, నాయకులు సచిన్, సునీల్‌రెడ్డి, సుధీర్‌కు మల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**కోయిలకొండలో..**

కోయిలకొండ, నవంబర్ 3: మండలంలోని వింజమూరు, గార్లపాడ్, కేశ్వాపూర్ తదితర గ్రామాల్లో శుక్రవారం నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయ కర్త ఎస్. రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో విసృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేసి రాజేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ విజయభాస్కర్‌రెడ్డి సర్పంచులు నారాయణరెడ్డి, మొగులయ్య, అంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, ఉప సర్పంచ్ భీమయ్య, నాయకులు గోపాల్‌రెడ్డి, సత్యం, రాంరెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



మరికల్ మండలం లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కోయిలకొండ మండలం వింజమూర్‌లో ..

## 6న ఉమ్మడి జిల్లా వాలీబాల్ జట్ల ఎంపికలు

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 3 : ఈనెల 6న అండర్–19 ఉమ్మడి జిల్లా బాల, బాలికల వాలీబాల్ జట్ల ఎంపికలను నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ సెక్రటరీ పాపిరెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో ఎంపికలు ఉంటాయన్నారు. విద్యార్థులు ఇంటర్ బోనఫైడ్, పదో తరగతి మెమోతో హాజరుకావాలని, వివరాల కోసం 7780582604 నెంబర్‌ను సంప్రందించాలని పేర్కొన్నారు.

## దరఖాస్తు చేసుకోవాలి

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 3 : జిల్లాలో నిరుద్యోగ, యువతీ, యువకులు ఉపాధి కోర్సుల్లో శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని డీవైఎస్‌వో శ్రీనివాస్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. బ్యూటీషియన్, ఫ్యాషన్‌డిజైనింగ్, జర్దోసి, కంప్యూటర్, ఏసీ మెకానిక్, మొబైల్ రిపేర్, సీసీ కెమెరా, హౌజ్ వైరింగ్ కోర్సుల్లో మూడు నెలల శిక్షణ అందజేస్తామని తెలిపారు. ఆసక్తి గల వారు ఈనెల 18వ తేదీ వరకు పాత డీఈవో కార్యాలయంలోని వృతి శిక్షణ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.